క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములకలపల్లి: మూడో శనివారం, సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మతుల దృష్ట్యా మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌-కో ఏఈ లక్ష్మీనర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

తీసుకెళ్లని పార్సిళ్ల వేలం

భద్రాచలంటౌన్: భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలోని లాజిస్టిక్స్ విభాగంలో వినియోగదారులు తీసుకెళ్లకుండా మిగిలిపోయిన పార్సిళ్లను ఈ నెల 21న వేలం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ బి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ వేలంలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

జోరుగా ప్రచారం..

అన్నపురెడ్డిపల్లి: అశ్వారావుపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

ములకలపల్లి: మెచ్చా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలకేంద్రంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బిక్కుమళ్ల సుధాకర్, నాయకులు పుష్పాల చందర్‌రావు, సీతారాములు, రాజారావు, గోలి రమణ, సున్నం బాబూరావు, నాగేశ్వరరావు, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన సీపీఎం వార్డు మెంబర్లు సర్పంచ్ జ్యోతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. భద్రాచలం బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, మండలాధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీ, నాయకులు సాగి శ్రీనివాసరాజు, ఎండీ.జానీ పాషా, హలీం ఖాన్, మండల ఇన్‌చార్జ్‌లు ఎ.వెంకటేశ్వర్లు,అప్పారావు పాల్గొన్నారు.

సీపీఎం గెలవాలని..

భద్రాచలం సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య గెలిపించాలనా దుమ్ముగూడెం మండలవ్యాప్తంగా డాక్టర్ మీడియం బాబురావు ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, గిరిగాని పద్మ, నాయకులు రమేష్, యలమంచి శీనుబాబు, కటోజు గోవర్ధన్, పూసం సిల్వకుమార్, సర్పంచులు మీడియం జయ, కనకదుర్గ, మడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: సీపీఎం అశ్వారావుపేట అభ్యర్థి పిట్టల అర్జునరావు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, శ్రీనివాసరావు, వెంకటేష్, గోపిరాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు..

దుమ్ముగూడెం : మండలంలోని అంజిపాక, సుబ్బారావుపేట సర్పంచ్‌లు, సుబ్బారావుపే, లచ్చిగూడెం ఉప సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో పార్టీలో చేరారు. వీ రికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు కుంజా శ్రీను, తెల్లం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా నాయకులు..

అశ్వారావుపేటరూరల్: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ అశ్వారావుపేట అభ్యర్థి కల్లూరి కిషోర్‌ను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి కోరారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వాసం బుచ్చిరాజు అధ్యక్షతన ఎన్నికల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. కల్లూరి కిషోర్, సర్పంచ్‌లు గొంది లక్ష్మణ్‌రావు, కంగాల భూలక్ష్మీ, కంగాల గోవింద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

నాగులచవితిని పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



అశ్వాపురంలో..



అన్నపురెడ్డిపల్లిలో..



దుమ్ముగూడెం : గంగోలు గ్రామంలో..



అశ్వారావుపేటరూరల్: వినాయకపురం వద్ద..



చర్లలో..



మణుగూరు రూరల్ : పూజలు చేస్తున్న మహిళలు



చంద్రుగొండలో..

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉండాలి

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నాటికి ప్రతీ పోలింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ గణేష్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం స్థానిక రిటర్నింగ్ అధికారి పర్సా రాంబాబు ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సెక్టార్ అధికారులకు బ్యాలెట్ పేపర్ అమర్చే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని, ఏలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. అనంతరం మండలంలోని అచ్యుతాపురం, నారంవారిగూడెం గ్రామాల్లోగల పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా కేంద్రాల్లోగల సౌకర్యాలు పరిశీలించి, సూచనలు చేశారు. సౌకర్యాలు లేని కేంద్రాలపై తక్షణమే దృష్టి పెట్టి, ఆయా సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ ఎన్నికల అధికారి కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

గుండాల: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లుకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాలని ఐటీడీఏ పీఓ, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలు, బూత్‌ల వివరాలను అడిగితెలుసుకున్నారు. కరెంటు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్, వృద్ధులకు, దివ్యాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్న గ్రామాలైన నడిమిగూడెం, దొంగతోగు, పెద్దతోగు, కొడవటంచ గ్రామాల్లో కేంద్రాల ఏర్పాటుపై స్థానిక అధికారులు, ప్రజలతో చర్చించారు. ఏజెన్సీ గ్రామాల్లో వంద శాతం పోలింగ్ జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగా, డీటీ రజిని, ఆర్‌ఐ నాగేశ్వరావు, కార్యదర్శి చారి తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటరూరల్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ గణేష్

ఆదివాసీలకు నిత్యావసరాలు పంపిణీ

చర్ల: మండలంలోని కలివేరులో గల సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో సరిహద్దున ఉన్న పామేడులో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివాసీలకు శుక్రవారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పామేడులోని 151 బెటాలియన్ క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ ప్రద్యుమన్ కుమార్ సింగ్ మాట్లాడారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెకెండ్ ఇన్ కమాండెంట్ అయోధ్య సింగ్, వైద్యాధికారులు నీరజ్ పాండే, పింతలి సౌమ్య, తరుణ్ మాలిక్ వైద్య పరీక్షలు నిర్వహించగా ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న కమాండెంట్

దళారులను నమ్మి నష్టపోవద్దు..

బూర్గంపాడు: దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని ఏడీఏ తాతారావు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంజీవరెడ్డిపాలెం, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర, సోంపల్లి,నాగినేనిప్రోలు, ఇరవెండి, కృష్ణసాగర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించిన వారం రోజులలోనే నగదు రైతుల ఖాతాలలో జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనిల్‌కుమార్, ఏఈఓలు రవితేజరెడ్డి, జేడీఏ ప్రసాద్, వైష్ణవి, పవన్, పీఏసీఎస్ సీఈఓ ప్రసాద్, కార్యదర్శులు ఉమర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్ల: చర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సహకార సంఘ సీఈఓ ఎస్‌డీ.జిలానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,203లు, సాధారణ రకానికి క్వింటాకు రూ.2,183లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించే రైతులు వ్యవసాయశాఖ ఏఈఓల నుంచి టోకెన్లు తీసుకొని పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావాలని కోరారు. సహకార సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బూర్గంపాడు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



చర్లలో..

పాత్రికేయవృత్తి పవిత్రమైంది

ములకలపల్లి: సమాజంలో పాత్రికేయ వృత్తి అతి పవిత్రమైనదని లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ, కిన్నెరసాని ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ అరుద్ర సత్యనారాయణ అన్నారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవం పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శిశుమందిర్ ఆవాస విద్యాలయంలో శుక్రవారం మండల విలేకరులను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు రాయల కేథారేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి, శిశుమందిర్ ప్రధానాచార్యులు జగన్, క్లబ్ సభ్యులు అనంతుల మహేశ్, గొడ్ల రాజు, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తుల పాదయాత్ర

చంద్రుగొండ : మండలంలోని దామరచర్ల గ్రామానికి చెందిన వెంకన్నస్వామి భక్తులు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. దామరచర్ల నుండి ఏన్కూరు మండలంలోని నాచారంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఈ పాదయాత్ర సాగనున్నట్లు భక్తులు తెలిపారు.

ఓటుహక్కు సక్రమంగా వినియోగించుకోవాలి

దుమ్ముగూడెం : ప్రజలు ఓటుహక్కును సక్రమంగా వినియోగించాలని సీప్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నోడల్ అధికారి సమ్మయ్య, సహాయక నోడల్ అధికారి వీర్రాజులు అవగహన కల్పించారు. శుక్రవారం మండలంలోని చిన్ననల్లబల్లి సంతలో ప్రజలకు, దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవగహన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి యువత నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

గెలిపిస్తే ప్రజల చెంతకే సంక్షేమం

- ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ పినపాక అభ్యర్థి రేగా కాంతారావు

గుండాల: పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలతో పాటు, అద్భుతమైన అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు మరో సారి ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు ప్రజల చెంతకే వస్తాయని బీఆర్‌ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం ఆళ్లపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల అవసరాల అనుగుణంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్లు, వాగులపై బ్రిడ్జీలు, సీసీ రోడ్లు, తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, అనేక పథకాలతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, పెన్షన్ పెంపు, ఉచిత ఇన్సూరెన్సు రూ.400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలన్నా, మరెన్నో సంక్షేమ పథకాలు రావాలన్నా బీఆర్‌ఎస్ పాలన రావాలన్నారు. ఈ మేరకు వివిధ గ్రామాల్లో పలు కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, పీఏసీఎస్ చైర్మన్ గొగ్గెల రామయ్య, భవీనా శంకర్, సంజీవరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాయం నర్సింహరావు, బాబా, ఖయ్యూం, ప్రవీణ్, రాంబాబు , వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: సారపాకలో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తు బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి, లక్ష్మీరెడ్డి, గుల్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ముస్లిం కుటుంబాలు ఆదరించి ఆశీర్వదించాలని కోరుతూ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు ఎండి.హబీబ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరన్నబాబు, సురేష్, బత్తుల నాగేశ్వరరావు, వెంకన్న, ఏనిక రాంబాబు, సాంబశివరావు పాల్గొన్నారు.



గుండాల: ప్రచారంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు

ఓటర్ స్లిప్పులు పంపిణీ

మణుగూరు రూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఓటర్లకు మణుగూరు తహసీల్దార్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను, ఓటర్ గైడ్‌లను శుక్రవారం ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్డు షోను జయప్రదం చేయండి

దుమ్ముగూడెం: త్వరలో జరగనున్న బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షోను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం లక్ష్మినగరంలోని పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడగా జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, నాయకులు ఎండీ.జానీపాషా, తునికి కామేష్, అపకా వీర్రాజు, సర్పంచులు, మట్టా వెంకటేశ్వరావు, సోడి జ్యోతి, కారం జయ, నూపా సుమిత్ర, సోడి కొండయ్య, భూక్యా చందు, కాటిబోయిన వెంకటేశ్వర్లు, గుండి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సోడి తిరుపతిరావు, మడకం రామారావు, పూనం ధర్మరాజు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసులు

అశ్వారావుపేటరూరల్: పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై శుక్రవారం రాత్రి పోలీసులు ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుర్రాల చెరువు గ్రామానికి చెందిన సంకుల సత్యవతి, తోట రమాదేవి మధ్య మురుగునీరు విషయంలో గొడవ పడ్డారు. దీనిపై సంతుల సత్యవతి చేసిన ఫిర్యాదుతో తోట శ్రీనివాస్, తోట రమాదేవి, అలాగే తోట రమాదేవి ఫిర్యాదుపై సంకుల సత్యవతి, సంకుల చిన్నారావు, సంకుల చిన్న ముత్యాలులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాహుల్ గాంధీకి వినతుల వెల్లువ

- ప్లకార్డులతో ప్రదర్శించిన పలువురు

మణుగూరు టౌన్: సింగరేణి మణుగూరు ఓపెన్ కాస్ట్ మల్లేపల్లి దళిత భూ నిర్వాసిత కమిటీ, బీటీపీఎస్ కాంట్రాక్ట్ వర్కర్లు తమ సమస్యలపై ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మెనిఫెస్టోలో కార్మికుల సమస్యలపై చోటు కల్పించలేదని ప్లకార్డులతో తమ సమస్యలను తెలిపారు. శుక్రవారం పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణంలో జరిగిన రోడ్‌ షో, స్ట్రీట్ కార్నర్ సమావేశానికి వచ్చిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్లకార్డులతో తమ సమస్యలు విన్నవించారు. బొగ్గుగని కార్మికుల ఆదాయపు పన్ను మినహాయింపుపై పార్లమెంట్‌లో గళం విప్పాలని కోరుతూ సింగరేణి కార్మికులు పీసీసీ ప్రచార కమిటీ కో–కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటికి తమ వినతిపత్రాలు అందజేశారు. మల్లేపల్లి ఎగ్గడిగూడెం, పద్మగూడెంలలో సింగరేణి సంస్థ ఉపరితల గని కోసం నివాసాలు, భూములు కోల్పోయిన తమకు ల్యాండ్ లూసర్ సర్టిఫికేట్ కూడా ఇవ్వాలని, ఉద్యోగం కోసం కోర్టును ఆశ్రయించామని యాజమాన్యం స్పందించడం లేదని న్యాయం చేయాలని వివరించారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న తాము 33 రోజులుగా సమ్మె చేస్తున్నా కనీసం ప్రజాప్రతినిధులు తమ వైపు చూడటం లేదని, యాజమాన్యం పెడచెవిన పెడుతోందంటూ తమకు రాహుల్‌గాంధీ భరోసా కల్పించాలని కార్మికులు కోరారు. అదే విధంగా సింగరేణి కార్మికులు బొగ్గు గనుల ప్రైవేటీకరణపై పార్లమెంట్‌లో గళం విప్పాలని, కాంగ్రెస్ మెనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన పొంగులేటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.

రోడ్డుషోకు తరలిన ప్రజలు..

మణుగూరు పట్టణంలో నిర్వహించిన రాహుల్‌గాంధీ రోడ్డుషోకు మండలంలోని వివిధ గ్రామాలనుంచి ప్రజలు భారీగా తరలారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య, బట్టా విజయ్ గాంధీ, పోలెబోయిన శ్రీవాణిలు మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతీ పేదవానికి ఇల్లు ఇప్పించే బాధ్యత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య, చందా సంతోష్, కాటబోయిన నాగేశ్వరరావు, మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం, పినపాక మండలాల అధ్యక్షులు పీరినాకి నవీన్, ఓరుగంటి భిక్షమయ్య, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, రామనాథం, మణుగూరు వైస్ ఎంపీపీ కేవిరావు, పుచ్చకాయల శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

రాహుల్ గాంధీ రోడ్‌షో కార్యక్రమంలో భాగంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పీసీసీ ప్రచార కమిటీ కో–కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కూనవరం ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, బూర్గంపాడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయనిర్మల, కుడితిపూడి వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు, మణుగూరు మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, గౌరబోయిన సుబ్బారెడ్డి, సోమరాజు, ఉమామహేశ్వరరావులు పార్టీలో చేరారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బీటీపీఎస్ కార్మికులు



రోడ్ షోలో పొంగులేటి, పాయం నాయకులు

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..



అన్నపురెడ్డిపల్లి: పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆదినారాయణ



అశ్వారావుపేటరూరల్: ప్రచారం చేస్తున్న జారే

- కాంగ్రెస్ అశ్వారావుపేట అభ్యర్థి జారే

అన్నపురెడ్డిపల్లి: రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకుడు గాలం వలరాజు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలకు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా తాను అందరివాడిగా ప్రయాణం చేస్తున్నానని, తనను అన్ని వర్గాల వారు ఆదరిస్తున్నారన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, బానావత్ భీముడు, రమణ, దుబ్బాకుల రాము, లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరరావు, గాలం రాంబాబు, చల్లా పుల్లయ్య, యాదల వెంకన్న, పర్సా మాదవ్, వీరబోయిన నాగరాజు, గఫార్, నేర్ల లాలయ్య, పరకుశం రాజా, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అందరికీ సంక్షేమం

అశ్వారావుపేటరూరల్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతోనే అందరికీ సంక్షేమం అందుతుందని పార్టీ అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం ఆయన అశ్వారావుపేటలో ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్నీ వర్గాలకు సంక్షేమం అందుతుందని, రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని కోరారు. సర్పంచ్ అట్టం రమ్య, ఎంపీటీసీ వేముల భారతి, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.పాషా, నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశరావు, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, పార్థసారథి, నాయకులు పాల్గొన్నారు.